# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com




## ధరణి రికార్డులు అప్‌డేట్‌గా ఉండాలి

- తహసీల్దార్‌పై ఆర్డీఓ ఆగ్రహం



నవతెలంగాణ-పిట్లం

మండల తహసీల్దార్ వేణుగోపాల్‌పై ఆర్డిఓ రమేష్ రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫీస్ రూమ్‌తో పాటు రికార్డురూమ్, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆర్వో ధరణి రికార్డ్స్ అసంపూర్తిగా ఉండటంతో వారి పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి రికార్డ్స్ అప్‌డేట్‌గా ఉండేలా పూర్తి చేయాలన్నారు. ఇతరాత్ర రికార్డులన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారిగా నిర్వహించే భూ రిజిస్ట్రేషన్‌లు, విద్యార్థుల కుల, ఆదాయ, ఇతరాత్ర సర్టిఫికెట్‌ల జారీ అంశాలలో వేగం పెంచాలని సూచించారు. ఇక మీదట పనితీరు పట్ల ప్రవర్తన మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ శీతల్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి సంచారం

నవతెలంగాణ-లింగంపేట్

మండలం మెంగారం, బోనాల్, చింతల గుట్ట తండా పరిసరాల్లో ఎలుగుబంటి సంచారించడంతో ఆయా గ్రామాలకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం వారాంతం సంత ముగించుకొని ఆయా గ్రామాలకు వెళ్తున్నవారు మెంగారం సమీపంలోని చెరువులో నీరు తాగేందుకు వస్తున్న ఎలుగుబంటిని చూసి రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఎలుగుబంటి రెండు గ్రామాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండటంతో వ్యవసాయ పనులకు వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. అటవీ ప్రాంతానికి వెళ్లే పశువులు, మేకల కాపర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత నెల రోజుల క్రితం చింతల గుట్ట తాండ సమీపంలో ఎలుగుబంటి సంచరించడంతో అటవీశాఖ అధికారులు ఎలుగుబంటిని బంధించడానికి బోన్ ఏర్పాటు చేశారు. అయినప్పటికిని ఎలుగుబంటి చింతల్ గట్ల తాండ సమీపంలో గల చెరువులోకి దప్పిక తీర్చుకోవడానికి గతంలో వచ్చేది ప్రస్తుతం మేంగారం గ్రామ సమీపంలోని ఊర చెరువులోకి తాగునీటి కోసం వస్తుందని బోన్ ఏర్పాటుచేసి ఎలుగుబంటిని బంధించాలని ఆయా గ్రామాల ప్రజలు, అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

## డిఎంఅండ్‌హెచ్‌ఓపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-రామారెడ్డి

డిఎం అండ్ హెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి సస్పెన్షన్ వేటు వేశారు. ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో, గతంలో కలెక్టర్‌కు, ఎస్పీకి పీహెచ్సీ వైద్యులు ఫిర్యాదు చేయటంతో పాటు నవతెలంగాణలో వరస కథనాలు ప్రచురించగా, పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. కండిషన్ బెల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.

## అభివృద్ధి పథంలో పోచారం ప్రాజెక్టు

- ప్రాజెక్టుపై రేలింగ్ ఏర్పాటు


నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన పోచారం ప్రాజెక్టు దినదిన అభి వృద్ధి పథంలో నిలుస్తుంది. నిజాం కాలంలో నిర్మించిన పోచారం ప్రాజెక్టు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఇంకా చెక్కుచెదరకుండా అదేవిధంగా రెండు మండలాలకు నీరందిస్తుంది. పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండితే పొంగిపొర్లుతు న్న అందాలను చూడ్డానికి వేలాది మంది పర్యట కులు పోచారం ప్రాజెక్టును సందర్శిస్తారు. పోచా రం ప్రాజెక్టు అందాలను తిలకించి చూడడానికి పోచారం ప్రాజెక్టు పై నిర్మించిన వంతెన పై వేలాదిమంది పర్యటకులు సందర్శిస్తూ ఉంటా రు. గత 100 సంవత్సరాల నుంచి ప్రాజెక్టు వంతెనపై ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుతం వంతెన పై రెండు వైపులా రేలింగ్ ఏర్పాటు చేసి మొరాయి స్తున్న పోచారం ప్రాజెక్టు గేట్లను తొలగించి కొత్త వి అమర్చినట్లు ప్రాజెక్టు డీ ఈ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. 9.1 లక్షలతో ప్రాజెక్టు మరమ్మత్తులను చేసినట్లు డి తెలిపారు. పోచారం ప్రాజెక్టు వంతెన పై రేలింగ్ ఏర్పాటు చేయడంతో ప్రాజెక్టుకు నూతన కళ సంతరించుకుంది.





పోచారం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన రేయిలింగ్



# వరిసాగు జోరు

- ఏకంగా 3 లక్షల ఎకరాల్లో సాగు చేయనున్నట్టు అంచనా
- కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 5.19 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేసిన వ్యవసాయశాఖ

నవతెలంగాణ-లింగంపేట్

ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు సాగుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఖరీఫ్‌లో వరి సాగు జోరందుకోనుంది. ఏకంగా 3లక్షల పైచిలుకు ఎకరాల్లో సాగు చేయనున్నట్టు అధికారులు అంచనా వేశారు. కాగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 5.19 లక్షల ఎకరాల్లో పంటల సాగుపై ప్రణాళికలు రూపొందించారు. అదే విధంగా ఎరువులు, విత్తనాలకు సైతం ప్రణాళిక రూపొందించారు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని పంట సాగుకు సిద్ధంచేసుకున్నారు.

**తొలకరి కోసం రైతుల ఎదురుచూపులు..**

వర్షాకాలం పంటలు వేసేందుకు రైతులు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసి దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. వరితో పాటు మొక్కజొన్న, సోయాబీన్, పెసర, మినుము, పత్తి, కందులు, పెసర్లు, మినుములు, తదితర పంటలు సాగు చేసేందుకు రైతులు ఇప్పటికే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసి భూములను సారవంతం చేసి తొలకరి కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో వర్షాధార పంటలు గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్, రాజంపేట, పిట్లం, జుక్కల్, మద్నూర్ మండలాల్లో సన్న చిన్న కరు రైతులు వర్షాధార పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ప్రాజెక్టు ప్రాంతాలైన నిజాంసాగర్, పోచారం కౌలాస్, సింగీతం ప్రాజెక్టు ప్రాంతాల్లో రైతులు ప్రధాన పంట అయినటువంటి వరి పంటను సాగు చేస్తారు. లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, రామారెడ్డి, నసురుల్లాబాద్, బాన్సువాడ, బీర్కూర్ ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

**జిల్లాలో 5 లక్షల 19 వేల ఎకరాల్లో సాగు..**

జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 5 లక్షల 19 వేల 54 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు అవుతాయని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో ప్రధానంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో బోరుబావుల వద్ద చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో వాగుల సమీపంలో రైతులు వరి పంటలను అధికంగా సాగు చేస్తారు. వరి పంటను ప్రధాన పంటగా ఎంచుకున్నారు. జిల్లాలో వరి 3,18,965 ఎకరాలు వరి పంటను సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారని అధికారులు అంచనావేశారు. మొక్కజొన్న 57,315 ఎకరాలు, సోయాబీన్ 85,444 ఎకరాలు, పత్తి 28,730 ఎకరాలు, పెసర్లు 4,997, కందులు 14,961, మినుములు 5,263, జొన్న 577 పాటు వివిధ రకాల పంటలు రైతులు సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. గత ఖరీఫ్ సీజన్లో కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.



**అందుబాటులో ఎరువులు, విత్తనాలు..**

జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వివిధ రకాల పంటల సాగు కోసం 1,10,284 కింటల్లా విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. వరి విత్తనాలు 74.492 కింటాలు, సోయాబీన్ 25.633, మొక్కజొన్న 4.582, పత్తి 287, పెసర్లు 400, మినుములు 421, కంది 419, జొన్న 47 క్వింటాల్లా విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు కోసం 1.05.997 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరమవుతా యని రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇందులో ముఖ్యంగా యూరియా 50.908 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 33.250 మెట్రిక్ టన్నులు, డిఏపి 13.143 మెట్రి టన్నుల ఎరువులను అంచన వేసి రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో పంటల సాగు కోసం వివిధ రకాల విత్తనాలు 1,10,284 కింటల్లా విత్తనాలు రైతులకు అవసరం పడతాయి. ఎరువులు విత్తనాలు సరఫరా చేస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బీడీ కార్మికుల చర్చలు సఫలం

- వెయ్యి బీడీలకు రూ.4.25, బీడీ ప్యాకర్లకు నెలకు రూ.3650 పెంపు
- బట్టి చటన్, కార్మికులకు రూ.1700 పెరుగుదల
- ఇది కార్మికుల, కార్మిక సంఘాల ఐక్య విజయం

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేయు బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, తదితర కార్మికులకు బీడీ యాజమాన్యం, ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి మూలవేతనం ఒప్పందం ప్రకారం బీడీ కార్మిక సంఘాలతో చర్చలు నిర్వహించి పెంచాల్సి ఉంటుంది. దీంట్లో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో బీడీ పరిశ్రమల్లో పని చేస్తున్న వివిధ కెటగిరీలకు సంబంధించిన యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులతో చర్చలు నిర్వహించారు. 1000 బీడీలకు రూ .4.25 పైసలు నెలసరి ఉద్యోగులకు రూ 1700/- ప్యాకింగ్ కార్మికులకు రూ 3650/- పెంచుతున్నట్టు తెలిపారు. ఈ వేతనాలు ఏప్రిల్ నెల నుంచి అమలు చేయాలని యాజమాన్యాలను కార్మిక సంఘాల నాయకులు కోరారు. కాగా కార్మిక సంఘాల ఐక్య విజయంతో ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీడీఅండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రమ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగారపు ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్, టీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం,ఆంజనేయులు, ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వనమల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నరేందర్, బి,యం,యస్, బీడీ కార్మిక సంఘం, రాష్ట్ర అధ్యక్షులు, కలాల్ శ్రీ నివాస్, ప్రధాన కార్యదర్శి, సుదీర్, బిఆర్ యస్ బీడీ కార్మిక సంఘం నుండి, యం, నర్సిములు తదితరులు పాల్గొనగా.. తెలంగాణ రాష్ట్ర బీడీ యాజమాన్యం సంఘం అధ్యక్షులు హితేంద్ర ఉపాధ్యా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర గాంధీ, రాష్ట్ర నాయకులు, దేశాయి బీడీ కంపెనీ నుండి రాస్మి కాంత్ పటేల్, టెలిఫోన్ బీడీ కంపెనీ నుండి రామణ్ బాయి, చారు బాయి బీడీ కంపెనీ నుండి ప్రభాకర్ రావు,తదితరులు హాజరు అయ్యారు.



చర్చల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎస్‌వి రమ

భయం వీడి..

# ప్రణాళికతో సిద్ధమైతే విజయం

- పోటీ పరీక్షల అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

భయం వీడి చక్కటి ప్రణాళికతో పరీక్షలకు సిద్ధమైతే తప్పక విజయం వరిస్తుందని గ్రూప్-1,2,3 తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అభ్యర్థులకు సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్-1,2,3 తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుటకు మూడు మాసాల పాటు శిక్షణ పొందుతున్న (54) మంది ఎస్సి అభ్యర్థులకు కలెక్టర్ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు సిలబస్‌ను ఆకళింపు చేసుకొని అందుకనుగుణంగా స్వతహాగా నోట్స్ తయారు చేసుకోవడంతో పాటు కరెంట్ అఫైర్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదలతో సన్నద్ధం కావాలన్నారు. విజయాలు సాధించిన వారి స్ఫూర్తిని, ఇతరుల సహాయాన్ని తీసుకోవాలని, టెస్ట్ సిరీస్ రాస్తూ, పరీక్షలకు హాజరు కావాలన్నారు. లక్షల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారని, నేను సాధించగలనా అన్న భయం, అనుమానం వీడి ప్రత్యేక దృష్టి పెట్టి సానుకూల దృక్పథంతో చదివితే లక్ష్యం చేరుకోగలుగుతారన్నారు. పరీక్షలు ఎంత క్లిష్టమైన సమర్థవంతగా ఎదుర్కోగలమన్న ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నారు. సాధించిన ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కోవలసి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి రజిత, సహాయ ఎస్సి అభివృద్ధి అధికారి వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, టిఎన్జీఓ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కలెక్టర్

ప్రయివేటు, కార్పోరేట్‌లలో

# వ్యాపారంగా మారిన విద్య

- ఎస్ఎఫ్ఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రైవేట్ కార్పొరేట్ల పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చడం తగదని ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ నర్రా రామారావు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక నాందేవ్ వాడాలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో నిజామాబాద్ జిల్లాలో "ఫీజు నియంత్రణ ఆవశ్యకత" అంశంపై ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ నర్రా రామారావు మాట్లాడుతూ.. విద్య అనేది సంక్షేమ రంగమే తప్ప వ్యాపార రంగం కాదని అన్నారు. కానీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు రాజ్యాంగ మౌలిక సూత్రాన్ని పాటించకుండా ఇష్టానుసారంగా డొనేషన్ల పేరిట అడ్మిషన్ల పేరిట లక్షల కొద్ది ఫీజులను వసూలు చేయడం బాధాకరమని అన్నారు. రైట్‌టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం రూరల్ ప్రాంతాలలో నెలకు ప్రతి పాఠశాల 900ల రూపాయలు, నగరంలో నైతే కార్పొరేట్ పాఠశాలలు వంటి నెలకు 1200 రూపాయలు ఫీజుగా తీసుకోవాలని చెప్పిన వాటిని అనుసరించకుండా ప్లే స్కూల్స్‌లో, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు లక్షల ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఫీజులలో రాయితీని ఇవ్వాలని అన్నారు.

ఈ సందర్భంగా ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. అదేవిధంగా ప్రవేట్ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్‌తో కమిటీలు వేయాలని, పాఠశాల ఫీజుల స్ట్రక్చర్‌నీ బోర్డులలో ప్రదర్శించాలని డిస్టిక్ ఫీ రెగ్యులేటింగ్ అథారిటీ చెప్పిన ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పట్టించుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాల జీవో, ఎంఎస్, నంబర్ 1నీ అమలు చేయడం కోసం డిస్టిక్ లెవెల్ ఫీ రెగ్యులేషన్ కమిటీకి కన్వీనర్‌గా ఉన్న డీఈఓ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కార్య గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజలి, రఘురాం, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, టీపిపిఆర్పిఏ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రావు, ఏఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి శిల్ప లింగం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నర్రా రామారావు

2.92 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం కొనుగోలు చేశాం

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి/దోమకొండ

జిల్లాలో ఇప్పటివరకు 2.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. మిగిలిన కొద్దిపాటి ధాన్యాన్ని త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శనివారం వివిధ మండలాలలో కేంద్రాల నందు కొనసాగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను, రైస్ మిల్లులలో అన్ లోడింగ్‌ను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందంలతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన సంచులను తక్షణమే మిల్లులకు తరలించాలని, కళ్ళాలలో మిగిలిన ధాన్యం కుప్పలను వెంటనే తూకం వేసి పంపాలన్నారు. అడ్లూర్, ఇసోజీవాడ, సదాశివనగర్ మండలంలోని కుప్రియాల్, బీబీపేట మండలంలోని తుజల్పూర్, దోమకొండ మండలంలోని అంబర్ పేట కేంద్రాలను శనివారం పరిశీలించారు. కామారెడ్డిలోని సీతారామ రైస్‌మిల్, క్యాసంపల్లిలోని వెంకటేశ్వర, మాచారెడ్డి మండలం లచ్చాపేటలోని కమ్మ రైస్‌మిల్, ఉగ్రవాయ్‌లోని గురు రాఘవేంద్ర, భవానిపేట్‌లోని భూలక్ష్మి, గాయత్రీ రైస్‌మిల్, లక్ష్మి ఆగ్రో రైస్‌మిల్, బిక్నూర్‌లోని విజయ గణపతి రైస్ మిల్లులను సందర్శించి లారీలు వేచి ఉండడాన్ని గమనించి మిల్లులో రెండు మూడు అన్ లోడింగ్ పాయింట్ల ద్వారా రోజు 10-15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. 108 లారీల ద్వారా 2584 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 297 కేంద్రాల ద్వారా కొనుగోలు పూర్తి చేశామని చంద్ర మోహన్ తెలిపారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 51,162 మంది రైతుల నుంచి రూ.656 కోట్ల విలువ గల 2.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ.572 కోట్లు జమచేశామన్నారు. 95 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తయిందని, మిగతా రైతులకు ఒకటి, రెండు రోజుల్లో డబ్బులు జమచేస్తామని చంద్ర మోహన్ తెలిపారు. కార్యక్రమాలలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



దోమకొండ: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గొల్లెం శివన్న తన గ్రామం నుంచి బాల్కొండ వచ్చేటప్పుడు మార్గమధ్యలో ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయమై బాధితుడు ఏప్రిల్ నెలలో బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ యాప్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాల్కొండ ఏఎస్సై శంకర్ శనివారం బాధితుడు శివన్నకు ఫోన్ అందజేశారు.


బాధితుడికి సెల్‌ఫోన్ అంజేస్తున్న ఏఎస్సై

## మురికి కాలువలు శుభ్రం

- మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రొక్లెయిన్‌తో పనులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో మురికి నీరు నిల్వ ఉండకుండా ఉండకుండా మురికి నీరు సాఫీగా వెళ్లేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చెత్తచెదారాన్ని ప్రొక్లెయిన్‌తో తొలగిస్తున్నారు. నగరంలోని పులాంగ్ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి మురికినీరు వెళ్లకుండా అడ్డుగా ఉండటంతో ప్రొక్లెయిన్‌తో వాటిని తొలగించారు.


మురికి కాలువలను శుభ్రం చేస్తున్న ప్రొక్లెయిన్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధికై తోడ్పాటు


సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికై బాల్కొండ గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామపెద్దలు డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి.వేణుగోపాలస్వామితో శనివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరుటకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు సొంత భవన నిర్మాణం కోసం స్థల సేకరణ, కళాశాలకు కావలసిన డ్యూయల్ డెస్క్ బెంచీలు, ఫర్నిచర్ సామాగ్రి, విద్యా వసతులపై చర్చించారు. గ్రామస్తులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికై తమవంతు తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో లెక్చరర్ బోడ దీపక్, గ్రామపెద్దలు సల్ల నరసయ్య, వీడిసి అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు ఆర్కరి గంగాధర్, సాయిలు, విజయ్, పెంటు రాజేశ్వర్, ధర్మాయి రజనీకాంత్, కుందారపు శ్రీనివాస్, బోడ లింగన్న పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ పక్ష నేత కేతిరెడ్డి సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండల ప్రజల తరపున సురేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు అహ్మద్ హుస్సేన్, యూత్ మండలాధ్యక్షులు కొత్తపల్లి రఘు, నాయకులు మల్యాల సుభాష్‌గౌడ్, సుంకరి మురళి, ధోని, అరుణ్ రెడ్డి, ఎర్రన్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం




నవతెలంగాణ-ధర్పల్లి

యువతి అదృశ్యమైంది. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మాకూరి అంజలి (20) శనివారం ఉదయం ఇంట్లో నుంచి ఎవ్వరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో, చుట్టుపక్కల తమ బంధువుల ఇండ్లల్లో ఎంతగా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తల్లి మాకూరి సరిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ విక్రమ్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ చైతన్య, నారాయణ నకిలీ ధ్రువపత్రాలపై విచారణ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకులు

నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల ఫేక్ డాక్యుమెంట్స్‌పై విచారణ జరపాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో ఉన్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు జిల్లా విద్యాశాఖ అధికారులను తప్పుడు డాక్యుమెంట్స్‌తో తప్పుదోవ పట్టిస్తున్నారని, విద్యాశాఖకు ఇచ్చిన ఫీజుల వివరాలలో పదవ తరగతి విద్యార్థులకు రూ.24,000 వసూలు చేస్తున్నామని చెప్పి, వాస్తవంగా డేస్ స్కాలర్‌కు రూ.58000, హాస్టల్ విద్యార్థులకు రూ.1,08,000 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సరైన విద్యార్హతలు లేని టీచర్స్‌తో పాఠాలు చెప్పిస్తున్నారని, హైదరాబాద్ బ్రాంచ్‌లకు సంబంధించిన ర్యాంకులను ప్రచారం చేస్తూ నిజామాబాద్‌లో వచ్చాయని అడ్మిషన్ల తీసుకుంటున్నారని, నాసిరకం చదువులు చెబుతూ లక్షల రూపాయలు వివిధ కార్యక్రమాల పేరిట వసూలు చేస్తున్నారని తెలిపారు. పాఠ్య పుస్తకాలు ఎండాకాలంలోనే విద్యార్థులకు డోర్ డెలివరీ చేస్తున్నారని, తప్పుడు ఆడిట్ రిపోర్ట్ తయారు చేస్తూ ఆదాయ పన్నును ఎగ్గొడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ, ఫైర్ ఎన్‌ఓసిలు లేవని, శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థల అనుమతి కోసం సమర్పించిన డాక్యుమెంట్స్‌లపై విద్యాశాఖ అధికారులను విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యూ నాయకులు వంశీ, సునీల్, ఉదయ్,, శశాంక్, రాజు, గోపి, సతీష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణకు
# పోరాటాలే సరైన మార్గం

- ప్రతికూలీకి కొలతలతో సంబంధం లేకుండా రూ.600 కూలి ఇవ్వాలి
- ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉపాధి హామీ పరిరక్షణకు పోరాటాలే సరైన మార్గమని, పని హక్కు కోసం పోరాడాలని, ప్రతి కూలీకి కొలతలకు సంబంధం లేకుండా రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, ప్రతీ కూలీకి 250రోజులు కుటుంబంలోని అందరికీ పనికల్పించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపికెఎంఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని అమ్సన్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి, కూలీల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజిఎన్ఆర్ఈజిఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని వివరించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ఎంఎంఎస్) పేరుతో మొబైల్ యాప్‌ని ప్రవేశపెట్టడం కార్మికుల సమస్యలను మొదలైనవి ఉన్నాయన్నారు. ఉపాధిహామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.600 ఇవ్వాలని, వారానికి ఒకసారి మాస్టర్ షీ సిప్పులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు వేతనాలను సకాలంలో చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించి, రద్దుచేసిన ఆల్వేస్‌లోను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్లు, టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలని అన్నారు. అలాగే గడ్డపార, పలుగులు, పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్ అధ్యక్షత వహించగా.. ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేష్, (ఏఐపీకేఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి డి.సాయరెడ్డి, నాయకులు బి.కిషోర్, సిపిఐ(ఎంఎల్) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్.దామోదర్, మండల కమిటీ సభ్యులు ఎం.లింబాద్రి, బి.మాజీ సర్పంచ్ సాయిలు, కిషోర్, జె.బాల్‌రెడ్డి, జె.ఎర్రన్న, బి.పెద్దన్న, డి.దొంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ

# అన్ని వర్గాలకు న్యాయం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అన్ని వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ అవకాశాలు కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గీకరణ సామాజిక వెనుకబడిన వారి ఆధారంగా రిజర్వేషన్ ఉందని, బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. రిజర్వేషన్ అనేది వారి ఆర్థిక పరిస్థితులను, విద్య ఉద్యోగ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చేశారని, కానీ బిజెపి సామాజిక వెనుకబడిన వారికి కాకుండా, రిజర్వేషన్ లేని వారికి ఆర్థికంగా బలంగా ఉన్నవారికి రిజర్వేషన్ కల్పించే జీవోను బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వర్తింపచేయదని, ఇది కేవలం రిజర్వేషన్ లేని ఆర్థికంగా ఉన్నవారి కోసమే బిజెపి తీసుకువచ్చిందని విమర్శించారు. సిడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ద్వారా రిజర్వేషన్ లేని వ్యక్తులకు 10 శాతం రిజర్వేషన్ బిజెపి ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు పోటీలో పాల్గొనే 10 శాతం అవకాశాన్ని బిజెపి తొలగించి ఆర్థికంగా ఉన్నవారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పిస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీల గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని స్పష్టం చేశారు. ఎకనామికల్ వీకర్ సెక్షన్ అనే సాకుతో దళితుల పొట్ట కొట్టకండని సూచించారు. ఎస్సీ ఎస్టీల బీసీల హక్కులను కాంగ్రెస్ కాపాడుతుందని, మోడీ దిగిపోయేలోపు చేసిన తప్పులను సవరించుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలకు 10 శాతం పోటీలో లేకుండా చేసిన రిజర్వేషన్‌ను వెనక్కి తీసుకోవాలని, హిందూ ముస్లిం అనే భావాన్ని పక్కన పెట్టాలని, ఎకనామికల్ వీకెర్ సెక్షన్‌లో సామాజిక వెనకబాటుతనం లేనటువంటి వారికి రిజర్వేషన్ కల్పిస్తున్నారని ఇది అవకాశ వాదాన్ని తెలియజేస్తుందని చెప్పారు. రిజర్వేషన్ అనేది సామాజిక వెనుకబాటు తనానికి గురైన వారికి ప్రోత్సాహం ఇవ్వడానికని తెలిపారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, జావేద్ అక్రమ్, రామార్తి గోపి, వేణు రాజ్, సేవాదళ్ సంతోష్, రాజ నరేందర్, సాయిలు, ప్రమోద్, కేశ రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

## పద్మ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పద్మ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా యువజన క్రీడా విభాగాల అధికారి జె.ముత్తెన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ యువజన సర్వీసుల శాఖ, సికింద్రాబాద్ ఆదేశాల మేరకు 2025 జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగంలో విశిష్ట సేవలందించిన అభ్యర్థుల నుంచి పద్మ అవార్డు కొరకు సిఫార్సు చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన డాక్యుమెంట్లను (వర్డ్, పిడిఎఫ్) ఫార్మాట్‌లో సాఫ్ట్ కాపీ, నామినేషన్ ఫారములు, అవసరమైన డాక్యుమెంట్లు (4) సెట్లు (హార్డ్ కాపీలు), (800) పదాలకు మించకుండా అభ్యర్థి చేసిన కార్యక్రమాల గురించి వివరిస్తూ, రాసిన పత్రమును జూన్ 1 లోపు జిల్లా యువజన, క్రీడల కార్యాలయము (స్టెప్), సుభాష్‌నగర్, ఇన్కంటాక్స్ కార్యాలయం ఎదురుగా సమర్పించాలని సూచించారు. మిగతా వివరాలకు www.padmaawards.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

- విత్తనాల డీలర్లు నిబంధనలు పాటించాలి
- రూరల్ ఎడిఎ ప్రదీప్


మాట్లాడుతున్న ఏడీఏ ప్రదీప్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విత్తనాల డీలర్లు వ్యవసాయశాఖ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని నిజామాబాద్ రూరల్ ఎడిఎ ప్రదీప్ అన్నారు. శనివారం మండలంలోని నడిపల్లి రైతు వేదికలో డిచ్‌పల్లి, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన విత్తనాల దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం 2024కు గానూ విత్తనాల డీలర్లు నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని వివరించారు. విత్తన డీలర్లు విధిగా రైతులు విత్తనాలు కోనుగోలు చేసిన వెంటనే దానికి సంబంధించిన బిల్లును ఇవ్వాలని ఆదేశించారు. విత్తనాల లైసెన్స్ వివరాలను ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఏరోజుకు ఆ రోజు విత్తన రిజిస్టరులో పొందుపర్చాలని సూచించారు. అనంతరం నడిపల్లిలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మే విధంగా చూసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు, ఏఈవోలు, విత్తన డీల తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎళ్లవేళలా అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలోని జాన పెద్ద గంగాధర్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పెద్ద గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు : ఎమ్మెల్యేకు రైతుల ఫిర్యాదు..**

గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు, ఈదురుగాలులతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, తనిఖీ చేసి అమర్చాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి రైతులు తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఎస్ఈకి ఫోన్‌చేసి సంబంధిత అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, వెంటనే విద్యుత్ స్తంభాలు తదితర పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కుమ్మరి గంగాధర్, చెవుల మల్లయ్య గడ్డం గంగారెడ్డి, సిహెచ్.గంగదాస్, ప్రకాష్, మురళి, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, బోర్వెల్ రాజేందర్‌రెడ్డి, పరుశురాం, డిసిసి డెలిగేట్ వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్, సుధాకర్, రాజునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతిలాల్, నడిపి గంగారం, చిన్న గంగారంతోపాటు తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

- 11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించండి
- ఎడపల్లి విద్యుత్ శాఖ అధికారులకు బాధితుల వేడుకోలు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల 14వ వార్డులో నివసిస్తున్న వనం దాసరి పోచయ్య అనే వ్యక్తి ఇంటి పైనుంచి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే పోచయ్య ఇంట్లో ఉన్న వాళ్ళందరూ తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. చిన్న పిల్లలతో పాటు పెద్దవారి వరకు సుమారు 15 మంది ఇంట్లో నివసిస్తున్నట్టు పోచయ్య తెలిపారు. ఎడపల్లి నుంచి మంగల్‌పాడు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే తమ నివాసపు ఇల్లు ఉందని, ఇంటి పైనుంచి ఇరువైపులా రెండు పక్కల విద్యుత్ స్తంభాలు ఉండడం పట్ల ఇంటిపై విద్యుత్ ఆనుకొని ఉన్నాయని ఆయన దిగులు చెందుతున్నారు. తమ ఇంటిపై ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను రెండు భాగాన ఎత్తు పెంచాలని ఆయన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి విన్నపాలు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని పోచయ్య ఆరోపిస్తున్నారు.

ఇటీవల వీచిన ఈదురుగాలులకు వైర్లు తమ ఇంటికి తగిలాయని, అంతేకాకుండా తమ ఇంటి పక్కన తమ సొంత స్థలంలో చెట్లను పెట్టడం వలన అవి ఏపుగా 11 కెవి విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వార్డు సభ్యులకు ఈ విషయమై విన్నవించినా వారు సైతం పట్టించుకోవడంలేదని ఆయన దిగులు చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ ఇంటిపై ఉన్న వైర్లను పరిశీలించి తొలగించాలని బాధితులు కోరుతున్నారు.


ఇంటిపైనున్న విద్యుత్ వైర్లు


బాధితుడు పోచయ్య

నవతెలంగాణ 3
కామారెడ్డి
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

## పండుగకు ముస్తాబైన ఆలయాలు

**నవతెలంగాణ-సదాశివనగర్**

మండలం లోని పలు గ్రామాల్లో శనివారం ఆలయలను రంగులతో ఆలయలను అలంకరణ చేశారు. ఆదివారం మండలం లోని పద్మాజివాడి, మోడేగాం గ్రామాల్లో పోచమ్మల పండుగ, మర్కల్ గ్రామంలో ఊరడమ్మ పండగలు నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లో ఏర్పాట్లు చేపట్టారు.

**ఆలయం వద్ద అన్నదానం**

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో శనివారం బద్ది పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు.



ముస్తాబైన ఆలయాలు

## ఎగ్జిబిషన్ ప్రారంభం

**నవతెలంగాణ-కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని చర్చి గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన డిస్నీ లాండ్, ఎగ్జిబిషను మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సంతోషంగా ఉండేందుకు కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ అహ్మద్, పంపరి లతా శ్రీనివాస్, లడ్డు మొయినుద్దీన్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

# నాటకాల నయా ట్రెండ్

- వీధి నాటకాలకు పెరిగిన ఆదరణ
- గ్రామాల్లో పెరుగుతున్న ఆసక్తి

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

అంతరించిపోతున్న వీధి నాటకాలకు కొందరు కళాకారులు జీవం పోస్తున్నారు. గ్రామ తాజా మాజీ ప్రజప్రతినిధులు, యువకులు కలసి వీధి నాటకాలను ప్రదర్శిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. భారతీయ సంస్కృతీసంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటుండటంతో చాలా మంది వాటిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో గ్రామం మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు కలిసి గురువారం, శుక్రవారం నల్ల పోచమ్మ వీధి నాటకాలు ప్రదర్శించారు. నేటి సమాజంలో టీవీ, సినిమాలు, సీరియళ్లపై మోజు పెరిగినా వీధి నాటకాలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గడంలేదు. గతంలో కళాకారులు రెండు మూడు నెలలపాటు శిక్షణ తీసుకుని మరీ వీధి నాటకాలను ప్రదర్శించేది. వీధి నాటకం ప్రదర్శించే గ్రామంలో ఆ రోజు పండుగ వాతావరణం నెలకొనేది. గ్రామస్తులంతా అక్కడికొచ్చి వీక్షించేవారు. సంస్కృతీసంప్రదాయాలతోపాటు బంధాలు, బంధుత్వాల గురించి బాగా చెప్పే వారని వృద్ధులు చెబుతున్నారు. కొన్ని కుటుంబాలు ఈ నాటకాలకు ఊరూరా తిరుగుతూ ప్రదర్శించి సంతోషంగా జీవితాన్ని కొనసాగించేవని వారి పేర్కొంటున్నారు. టీవీలు, సీరియళ్ల, సినిమాలు రావడంతో వాటి ప్రభావం తగ్గిందంటున్నారు.

**గ్రామాల్లో పెరిగిన ఆసక్తి..**

గ్రామాల్లో టీవీలు, సినిమాలను ఒకవైపు చూస్తున్నా వీధి నాటకాలపై కూడా ప్రజలు ఆసక్తిని చూపుతున్నారు. ఈ నాటకాలను ప్రదర్శించేందుకు యువతతోపాటు పెద్దలు కూడా ఉత్సాహం చూపుతున్నారు. గ్రామాల్లో కొంతమంది వీధి నాటకాలను ప్రత్యేకంగా నేర్చుకొని గ్రామస్తులు, కుటుంబసభ్యుల మధ్య ప్రదర్శించి మురిసిపోతున్నారు.



నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

సీఎం ప్రభుత్వం కళాకారులకు సమున్నత స్థానం కల్పించి ప్రోత్సహిస్తుండంతోపాటు నేడు గ్రామాల్లో వీధి నాటకాలకు క్రేజీ పెరిగింది. నసురుల్లాబాద్ మండలం లోని బొమ్మన్ దేవ్ పల్లి, నెమ్లీ, మీర్జాపురం, బీర్కూరు మండలంలోని బీర్కూర్ కిష్టాపూర్ గ్రామాల్లో వీధి నాటకాల ప్రదర్శనపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కొందరు యువకులు, పెద్దలు శిక్షణ తీసుకుని మరీ వివిధ పాత్రలు, సన్నివేశాల్లో నటించి గ్రామస్తులను ఆకట్టుకున్నారు.

**వీధి నాటకాలకు నాయకుల ప్రోత్సాహం..**

బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతిరోజూ ఏదో ఒక గ్రామంలో వీధి నాటకాల ప్రదర్శన జరుగుతూనే ఉన్నది. వీధి నాటకాల ప్రదర్శన విషయాన్ని తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు, పలువురు నాయకులు వీధినాటకాల నిర్వహణకు వారి వంతుగా ఆర్థిక సాయాన్ని నిర్వాహకులకు అందిస్తూ ప్రోత్సహిస్తు న్నారు. దీంతో ఊరూరా వీధి నాటకాలను ప్రదర్శించేందుకు కళాకారులు ఆసక్తి చూపుతున్నారు.

**ప్రజలు చూసేందుకు అధికంగా వస్తున్నారు**
**కళాకారుడు మాజీ సర్పంచ్ గంగ గౌండ**

ఊరూరా తిరిగి వీధి నాటకాలను ప్రదర్శిస్తున్నాం. ప్రజలు కూడా వీక్షించేందుకు అధికంగా వస్తున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటున్నది. ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు విరాళాలు అందిస్తూ తమను ప్రోత్సహిస్తున్నారు.

**కళాకారులను ప్రోత్సహించాలి**
**వీరయ్య గ్రామ కళాకారుడు కిష్టాపూర్**

గ్రామాల్లో నేటికీ కళలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కళాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తే వారు తమ కళను మరింత ప్రదర్శించే అవకాశముంటుంది. ఇందుకోసం ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేకంగా నిధులను కేటాయించాలి.



నాటక ప్రదర్శనను తిలకిస్తున్న గ్రామస్తులు

## జీపీ ఆస్తుల భద్రత, నిర్వహణ రిజిస్టర్లను ఏర్పాటు చేయాలి




జీపీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో, ఎంపీవో

**నవతెలంగాణ-జుక్కల్**

మండల ప్రజాపరిషత్ కార్యాలయం జుక్కల్ నందు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం శనివారం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బి.శ్రీనివాస్, ఎంపివో యాదగిరి, 30 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. జీపీ పరిధిలో గల ఆస్తులు అనగా కాంపోస్ట్ షెడ్, వైకుంఠధామం, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణంల నిర్వహణ, కంపోస్ట్ షెడ్ల యందు తడి పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ తయారీ, కంపోస్టు ఎరువు, పొడి చెత్త అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం, సంబంధిత ఆస్తుల నిర్వహణ రిజిస్టర్లు తదితర అంశములపై పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశము చేయనైనది ఇట్టి సమావేశంలో ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 30న హుండీ లెక్కింపు, భూముల వేలం




సరిహద్దులో గల సలాబత్‌పూర్ ఆంజనేయస్వామి ఆలయం

**నవతెలంగాణ-మద్నూర్**

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో ఈ నెల 30న మూడు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30న బాన్సువాడ డివిజనల్ పరిధిలోని బీర్కూర్, బాన్సువాడ, నసురుల్లాబాద్, ఎల్లారెడ్డి, పిట్లం, నిజాంసాగర్, మమ్మద్‌నగర్, పెద్దకొడప్‌గల్, జుక్కల్, బిచ్కుంద, మద్నూర్, డోంగ్లి, వీటి పరిధిలోని ధూపదీప నైవేద్యం అర్చకుల ప్రత్యేక సమావేశాన్ని ఉదయం 8 గంటలకు దేవస్థానం ఆవరణంలో నిర్వహించనున్నారు. అనంతరం 11 గంటలకు సలాద్బత్పూర్ ఆంజనేయస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా దేవస్థానానికి చెందిన మద్నూర్ మండలంలోని సోనాల గ్రామ శివారు పరిధిలోని సాగుభూమి కౌలు వేలంపాట ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, పరిశీలకులు, బోధన్ డివిజన్ అధికారి పాల్గొంటారని తెలిపారు.

## విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-పిట్లం**



మృతిచెందిన సాయిలు

విద్యుతాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన చిల్లర్గి గ్రామంలో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిల్లర్గి గ్రామానికి చెందిన చాకలి సాయిలు (52) శుక్రవారం సాయంత్రం తన పంట పొలములో కొయ్య కళ్ళను కాల్చు తుండగా ఒక్కసారిగా మంటలు ఎక్కువ కావడంతో అట్టి మంటలను నీళ్లతో ఆర్పుదామని ప్రయత్నించాడు. కరెంట్ మోటర్ స్టార్ట్ చేస్తుండగా స్టార్టర్ బాక్స్‌కు ముందే కరెంటు సరఫరా కావడంతో ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్ తగిలి మరణించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుని కొడుకైన జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



గ్రామస్తుల సమక్షంలో హుండీ లెక్కింపు

**నవతెలంగాణ-మద్నూర్**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ హుండీ ఆదాయం 4350 రూపాయలు వచ్చాయి. ఈ నెల 23,24 రెండు రోజులపాటు నిర్వహించిన రథోత్సవ కార్యక్రమాలతో పాటు గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆలయ హుండీని ఉత్సవాల అనంతరం శనివారం ఆలయ ఆవరణంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ తాత్కాలిక చైర్మన్ సంధూర్‌వార్ హనుమాన్లు, కోశాధికారి కంచినివార్ నాగేష్, గ్రామస్తులు సంజు, హనుమాన్లు, సాయి, నివార్, యువకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నవతెలంగాణ-కామారెడ్డి**



కామారెడ్డి గంజి మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో లిఫ్ట్ కోసం తీసిన గుంతలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కామారెడ్డి సిఐ చంద్రశేఖర్ రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆ వ్యక్తి వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉండవచ్చునని, గత నాలుగైదు రోజుల కిందట ప్రమాదవశాత్తు కానీ, లేదా మరేదైనా కారణం చేతగాని అందులో పడిపోయి చనిపోయి ఉండవచ్చన్నారు. ఇట్టి వ్యక్తి శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండి, ఆనవాళు గుర్తుపట్టుటకు వీలు లేకుండా ఉంది. డార్క్ బ్లూ కలర్ , బ్రౌన్ కలర్ నిలువుగీతల గల ఫుల్ హాండ్స్ షర్టు, నలుపు రంగు ప్యాంటును ధరించి ఉన్నాడు. శవం పడి ఉన్న ప్రదేశంలో ఒక జత చెప్పులు ఉన్నాయన్నారు. ఇతని ఆనవాళ్లు తెలిసినా ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ తెలుపాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు



తనిఖీలు చేపట్టిన పోలీసులు, అధికారులు

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర, రాఘవేంద్ర, మణికంఠ ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం ఎల్లారెడ్డి పోలీసులతో కలిసి వ్యవసాయ అధికారి అనిల్ సంయుక్తంగా దాడి చేసి రికార్డు, లైసెన్స్‌లు తనిఖీ చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్సు లేని ఫర్టిలైజర్ షాపులలో రైతులు విత్తనాలను, ఎరువులను, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేయవద్దని, రైతులు ఏ దుకాణాలలో అయినా కొన్నవాటికి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## గ్రామ దేవతలకు బోనాలు

**నవతెలంగాణ-లింగంపేట్**



బోనాల ఊరేగింపు

లింగంపేట్ మ ండలంలోని ఐలాపూర్ గ్రామంలో శనివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల తీశారు. ప్రతి సంవత్సరం ఆనవా యితీగా మే మాసములో గ్రామ దేవతలకు బోనాలు తీస్తుంటారు. అందులో భాగంగా శనివారం ఇంటింటికి బోనాలను అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు సప్పులు పోతరాజుల విన్యాసం శివసతుల పూనకాలతో ఆటపాటలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల పోచయ్య, ఉపాధ్యక్షులు ఆశాల గంగరాజు, కార్యదర్శి మేకల రాములు చిన్న మల్లయ్య, నాగల మల్లయ్య, నాగరాజు, లక్ష్మయ్య, కొట్టంలో సామి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నకూతురుపై హత్యాయత్నం

- వివాహేతర బంధానికి అడ్డుగా ఉందని ఓ తల్లి ఘాతుకం



గాయాలపాలైన కూతురు (ఫైల్)

**నవతెలంగాణ-ఎడపల్లి**

నవమోసాలు మోసి పెంచి పెద్ద చేసిన తల్లి.. కన్న కూతురునే కడ తేర్చాలని చూసిన ఉన్మాదమిది. వివాహేతర బంధానికి అడ్డుగా ఉందని.. అడ్డుతొలగించుకునేందుకు హత్యాయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఎడపల్లి మండలం జానకంపేట్ శివారులో గల నిజాంసాగర్ ప్రధాన కాలువ వద్ద నిజామాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తీవ్ర గాయాలతో పడి ఉండడంతో స్థానికులు గమనించి ఎడపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయం విధితమే. పోలీస్ అధికారులు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని బాలికను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ కేసులో పోలీసులు విచారణ చేపట్టగా తల్లి ఉన్మాదం వెలుగుజూసంది. తన అక్రమ సంబంధానికి కన్న కూతురే అడ్డు వస్తుందని భావించిన తల్లి.. తన ప్రియుడితో కలిసి హత్యాయత్నం చేయించినట్టు సమాచారం. బాలికకు ఉరివేసి మరణించిందని భావించి ఇక్కడకు తీసుకొచ్చి వదిలేసినట్టు సమాచారం. అపస్మారక స్థితిలో తీవ్ర గాయాలతో పడి ఉన్న బాలికను గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

## శుద్ధమైన తాగునీరు అందిస్తాం

- ఫిల్టర్ బెడ్లకు బ్లీచింగ్‌పౌడర్ పిచికారి



క్లోరినేషన్ పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

శుద్ధమైన తాగునీరు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని మున్సిపాల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్లను శనివారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించి మున్సిపల్ సిబ్బందితో బ్లీచింగ్‌పౌడర్ చల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పరిధిలో ఏ వార్డులోనైనా నీటి ఎద్దడి సమస్య ఏర్పడితే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నూతన బోర్లు వేయించి నీటి సమస్య తలెత్తకుండా చేస్తామన్నారు. తాగునీరు సరఫరా చేసే పైపులైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా చూడాలని రాబోయే వర్షాకాలంలో తాగునీటిలో వర్షపు నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

## తెలంగాణ ఖ్యాతిని చాటిచెబుతున్నారు

- అమెరికాలో తెలుగు సంఘం సమావేశంలో ఎమ్మెల్యే




ఎమ్మెల్యేను సన్మానించిన సంఘం ప్రతినిధులు

**నవతెలంగాణ-లింగంపేట్**

అమెరికా తెలుగు సంఘం సమావేశంలో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమెరికా దేశ వాషింగ్‌టన్ రాష్ట్ర సియాటెల్ నగరంలో శనివారం జరిగిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం 2024 సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్‌రావు, ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, మల్లారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు మాట్లాడుతూ.. అమెరికా దేశంలో తెలుగు సంఘం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ ఖ్యాతిని అమెరికాలో చాటిచెబుతున్నారన్నారు. వారిని అభినందించారు.

## సిద్ధిరామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగ శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో కొనసాగుతున్న వాస్తు హోమం కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు శనివారం రుద్ర హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది పెద్ద బచ్చాగారి రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. వాస్తు దోష నివారణ కార్యక్రమంలో భాగంగా ఉడిపి నుంచి వచ్చిన వేద బ్రాహ్మణులచే ఆలయంలో పారాయణ కార్యక్రమాలు, హోమం కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతున్నాయని అన్నారు. ఐక్యత హోమం, నవగ్రహ హోమం తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ



పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు లింబాద్రి, మహిపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రేఖ సుదర్శన్, నరసింహారెడ్డి, వేణు, భూమయ్య సాయిలు, ప్రభాకర్, బాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నిజామాబాద్
ఆదివారం మే 26, 2024 www.navatelangana.com

## రజతోత్సవ వేడుకలు



రజతోత్సవంలో పాల్గొన్న చిన్నారులు, మహిళలు

**నవతెలంగాణ-ధర్పల్లి**

మండల కేంద్రంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పల్లకి సేవ బాలవికాస్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ యమునారాణి, సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ శ్రీనివాస్, ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి, ధర్పల్లి సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు చిలుక శంకర్, బుచ్చన్న, గంగాధర్, బాలవికాస గురువులు శోభ, వినీత, జ్యోతి, నవనీత, మంతెనలక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## 26 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023-24 సంవత్సర అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సర సెమిస్టర్-1 విద్యార్థులకు, 2018వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు అడ్మిషన్ తీసుకొని సెమిస్టర్ - 1 పరీక్షలు రాయని విద్యార్థులకు రూ.1000 అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు కట్టుకోవడానికి ఈ నెల 26 వరకు అవకాశం కలదని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంమోహన్ రెడ్డి, అధ్యయన కేంద్ర రీజినల్ కోఆర్డినేటర్ కె.రంజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 28 నుంచి అధ్యయన కేంద్రంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని, తప్పనిసరిగా ఐడి ప్రూఫ్‌తో పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు. ఇతర వివరాలకు 7382929612 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఐపీఎల్ ఫైనల్‌లో హైదరాబాద్ గెలవాలని ప్రత్యేక పూజలు


ప్రత్యేకపూజలో ఆరెంజ్ ఆర్మీ అభిమానులు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

ఐపీఎల్‌లో ఆదివారం హైదరాబాద్ వర్సెస్ కోల్‌కతాతో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ గెలవాలని కోరుతూ శనివారం ఇందల్‌వాయి రామాలయంలో ప్రత్యేక అర్చన పూజలను ఇందల్‌వాయి ఆరెంజ్ ఆర్మీ అభిమానుల ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా లోకాని గోపీ, అశోక్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన 16 సీజన్‌లో ఒకేసారి హైదరాబాద్ ఐపీఎల్ ట్రోఫీ గెలిచిందని, ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో హైదరాబాద్ ఫైనల్ పోరుకు సిద్ధమైందన్నారు. ఈసారి ఫైనల్ గెలవాలని దీపక్ పంతులు ఆధ్వర్యంలో అర్చన జరిపించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందల్‌వాయి ఆరెంజ్ ఆర్మీ అభిమానులు మాను, విశాల్, సందీప్, బబ్లూ, లోకాని అరుణ్, అరవింద్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిని శిక్షించాలి

- ఐద్వా డిమాండ్


దాడికి గురైన బాలికను పరామర్శిస్తున్న ఐద్వా ప్రతినిధులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

మైనర్ బాలికను హతమార్చేందుకు ప్రయత్నించిన వారికి శిక్షించాలని ఐద్వా ప్రతినిధులు కోరారు. కెనాల్ కట్ట వద్ద మైనర్ బాలికపై జరిగిన దాడి విషయం తెలుసుకున్న ఐద్వా మహిళా సంఘం నాయకులు జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యదర్శి సుజాత కమిటీ సభ్యులు, జ్ఞానేశ్వరిని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ.. యువతి మాట్లాడలేని పరిస్థితిలో ఉందని అన్నారు. అమ్మాయిని ఆటో ఎక్కించికొని హత్యాయత్నానికి పాల్పడిన కసాయి తల్లిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు రక్షణ కల్పించి, న్యాయం జరిగే విధంగా పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. యువతికి తక్షణమే న్యాయం చేయాలని, లేదంటే న్యాయం జరిగేంతవరకూ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 2065 జీవాలకు చిటుకు రోగం నివారణ టీకాలు


టీకాలు అందజేస్తున్న పశువుల అధికారులు

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని ముత్యంపల్లి, చిక్లీ గ్రామాలలో 2065 గొర్రెలకు చిటుకు రోగం టీకాలను పశువైద్య, పశుసంవర్ధక ఆధ్వర్యంలో శనివారం వేశారు. ఈ సందర్భంగా డా.కిరణ్ దేశ్‌పాండే మాట్లాడుతూ మండలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన పశువులకు వచ్చే గొంతువాపు, జబ్బవాపు రోగాలకు సంబంధించిన మందులు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గొర్రెలకు సంబంధించి చిటుకు రోగం సంబంధించిన టీకాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డా.ఉమమా సహీర్, వీఎల్‌ఓటి వివిత, జేయుడి కె.గంగాజమున, సిబ్బంది గంగాధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

మండలంలోని చింతలూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అశోక్ కుటుంబాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం పరామర్శించారు. అశోక్ ఇటీవల ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ చింతలూరు కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్పల రాజన్న, ముప్ప గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాట్‌పల్లి నర్సారెడ్డి, సాయిరెడ్డి, గంగాధర్, ఎంపీటీసీలు గంగారెడ్డి, ప్రకాశ్, చిన్నారెడ్డి, కోలిప్యాక్ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, వసంత్ రావ్, జలంధర్, అబ్బీ, సొప్పరి వినోద్, శ్రీనివాస్‌గౌడ్, తొర్లికొండ వినోద్, కలిగోట్ భోజన్న, గంగాధర్, రావి, గన్నా లక్ష్మణ్, శంకర్, జితేందర్ నాయక్, రాజేష్, గంగారెడ్డి, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్


మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్

**నవతెలంగాణ-బోధన్**

వర్షాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్లర్ల భవన్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.గంగాధరప్ప అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మూడ్ శోభన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో రైతుల సమస్యల పరిష్కారంపై చేసిన హామీని నెరవేర్చాలన్నారు. భూమాతగా ప్రకటించిన ధరణిలోని లోపాలను సరిచేయాలని, జిల్లాస్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి భూ సమస్యలపై గల లోపాలను సవరించి, రైతులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి, గ్రామ సభలు జరిపి లోపాలను సవరించాలని కోరారు. రెవెన్యూ రికార్డులలో కౌలు రైతుల పేర్లు, వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేయడానికి రెవెన్యూ రిజిస్టర్‌లలో ప్రత్యేక 'కాలం'ను ఏర్పాటు చేయాలన్నారు. 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలని, సాగుదారులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రూ.12500 సబ్సిడి ఇవ్వాలని, గత రాష్ట్ర ప్రభుత్వం 2020 సంవత్సరం నుంచి 'కేంద్ర పిఎం ఫసల్ బీమా' నుంచి విరమించుకుందని దాంతో రైతులకు ఎలాంటి పరిహారం రావడం లేదని అన్నారు. ఏటా రూ.5,000 కోట్ల విలువ గల పంటలకు నష్టం వాటిల్లుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని రూపొందించి, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాధాన్యత క్రమంలో సాగునీటి పథకాలను పూర్తి చేయాలన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టులను రానున్న ఏడాదిలో పూర్తి చేయడానికి బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. కాళేశ్వరం సహా భారీ ప్రాజెక్టులలో జరిగిన అవినీతిని 'హైకోర్టు జడ్జి' ద్వారా విచారణ జరిపించాలని, నేరస్తులను శిక్షించాలని అన్నారు. సబ్సిడిపై మైక్రో ఇరిగేషన్(డ్రిప్, స్ప్రింక్లర్)పథకాలు అమలు చేయాలని, ఐడిసి నిర్వహణలోని లిఫ్ట్ పథకాలను రిపేర్లు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా కల్తీ విత్తనాల వ్యాపారం సాగుతుందని దాంతో ఏటా 4,5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయని, కల్తీ విత్తనాలను పట్టుకోవడమే తప్ప నేరస్తులకు ఎలాంటి శిక్షలు విధించడం లేదని అన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారాలు ఇవ్వాలన్నారు. వెంటనే ప్రభుత్వం 'రాష్ట్ర విత్తన చట్టా'న్ని రూపొందించి, కల్తీ విత్తన సంస్థల కంపెనీలను రద్దు చేయాలని అన్నారు. గత 2 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ 'యాక్షన్ ప్లాన్' ప్రకటన చేయడం లేదన్నారు. వెంటనే వార్షిక ప్రణాళికలు ప్రకటించాలన్నారు. ఈ వార్షిక ప్రణాళికలో ప్రాంతాల భూసారాన్నిబట్టి పంటల విధానాన్ని రూపొందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం ప్రకారం ఎకరాకు రూ.15,000 చొప్పున రైతుల ఖాతాలో వేయాలని, యాసంగి పంటలకు సంబంధించి ఎకరాకు రూ.7500 చొప్పున వాస్తవ సాగుదారులందరికీ వారి ఖాతాలలో జమ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పంటల మద్దతు ధరలు, బోనస్ వెంటనే అమలు చేయాలని కోరారు. వడ్లకు క్వింటాకు రూ.2683తో సహా మొక్కజొన్న తదితర పంటలకు మ్యానిఫెస్టోలో ప్రకటించిన ధరలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీలకు జీఓ విడుదల చేయాలని కోరారు. లీటర్ పాలకు రూ.5 బోనస్ అమలుకు నిధులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రస్థాయి 'వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక కమిషన్' ఏర్పాటు చేసి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని అన్నారు. రూ.2లక్షల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, రిజర్వుబ్యాంక్ ఆదేశాల ప్రకారం బ్యాంకులు తమ డిపాజిట్లలో 18 శాతం 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు భూమన్న, గంగామణి, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, నాగలక్ష్మి, నాయకులు ముత్తన్న, సుశీల, సాయిలు, పద్మ, మురళీ, లక్ష్మి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా కబడ్డీ శిక్షణా శిబిరం


శిక్షణ శిబిరం ముగింపులో పలువురికి సన్మానం

**నవతెలంగాణ-ముప్కాల్**

గత పది రోజులుగా ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్, ముప్కాల్ స్పోర్ట్స్ కబడ్డీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జూనియర్, సబ్ జూనియర్ 'కబడ్డీ సమ్మర్ క్యాంపు' అండర్-16, అండర్-20 బాలుర శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ బోర్డు చైర్మన్ జె.చంద్రమోహన్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ఎల్లయ్య హాజరైనట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్‌రెడ్డి తెలిపారు. హాజరైన వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ బోర్డు చైర్మన్ జె.చంద్రమోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో క్రీడాకారుల నిమిత్తం ఇండోర్ స్టేడియం నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి ఇండోర్ స్టేడియాలు ప్రతి గ్రామంలో నిర్మించుకోవడం ద్వారా యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించవచ్చన్నారు. కబడ్డీ శిక్షణ శిబిరం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిక్షణా కాలంలో నేర్చుకున్న మెలకువలు రాబోయే రోజుల్లో క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం చైర్మన్ అంజయ్య, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పద్మ, గద్దల గంగారం, రాజ్‌కుమార్, పుష్పనాథ్, శ్రీనివాస్, మధు, స్రవంతి, సాయిలు, హరీష్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్లూర్‌లో గాలివాన బీభత్సం

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**


ఈదురుగాలులకు కిందపడ్డ రేకులు

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈ గాలివానతో గ్రామానికి చెందిన గుండ్ల రమేష్ ఇంటి రేకుల షెడ్డు బలంగా వీచిన ఈదురు గాలులకు కొన్ని ఇనుప రేకులు ఎగిరిపోగా, ఇంటి షెడ్డు మొత్తం నేల కూలింది. పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లిందని బాధితుడు రమేష్ ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రభుత్వమే తమన ఆదుకోవాలని కోరారు.

# విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు అవసరం

- సూచించిన మండల వ్యవసాయాధికారులు
- విత్తన, పురుగు మందుల దుకాణాలు

పరిశీలన


మెండోరా : విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి


ఏర్గట్ల : సమావేశంలో పాల్గొన్న రైతులు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**మాక్లూర్ :** రైతులు పంటలకు అవసరమైన విత్తనాలు కొనుగోలు విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలను మండల వ్యవసాయాధికారి పద్మ సూచించారు. శనివారం మండలంలోని పలు పెస్టిసైడ్ దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించిందని, లూజుగా ఉన్న సంచులలో విత్తనాలను కొనుగోలు చేయవద్దని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవాలని, వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపుపొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ప్యాక్ చేసిన, లేబుల్ చేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని తెలిపారు.

**ఏర్గట్ల :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం విత్తన, పురుగు మందుల డీలర్లతో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భీంగల్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు కంపాటి మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని విత్తన, పురుగు మందుల డీలర్లు దుకాణ లైసెన్సులు కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు. దుకాణం వివరాలు, డోర్ నెంబర్, స్టాక్ వివరాలు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డీలర్లు రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు రసీదులు ఇవ్వాలని, సేల్స్ రిజిస్టర్ నందు వివరాలు నమోదు చేయాలని సూచించారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఈఓలు స్నేహ, సాయి సచిన్, పీఏసీఎస్ సీఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.

**మెండోరా :** రైతులకు తప్పకుండా విత్తన కొనుగోలు రసీదు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. మెండోరా మండల కేంద్రంలో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాలకు సంబంధించిన రిజిస్టర్లు, పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులతో మాట్లాడుతూ.. రానున్న వానాకాలం సీజన్‌కు గానూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దుకాణంలో తప్పనిసరిగా ధరల బోర్డు, విత్తన నిల్వల బోర్డు ప్రదర్శించాలన్నారు. రైతుకు విధిగా రసీదు ఇవ్వాలని, ఆ రసీదులో విత్తన రకం, లాట్ నెంబర్, అమ్మిన బ్యాగులు వివరాలు రాయాలని సూచించారు. అలాగే విత్తన అమ్మకాల వివరాలు రిజిస్టర్‌లో రాయాలన్నారు. నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని కోరారు. రైతులు గ్రామాలలో లైసెన్సు గల డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన దుకాణదారులు, రైతులు పాల్గొన్నారు.

**ముప్కాల్ :** ముప్కాల్ మండల కేంద్రంలో గల విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. రానున్న వానకాల సీజన్ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా విత్తన దుకాణదారులకు ముందస్తుగా తెలియజేశారు. ప్రతి దుకాణ యజమాని తప్పని సరిగా ధరల పట్టిక 'విత్తన నిల్వ'ల బోర్డు ప్రదర్శించాలన్నారు. అలాగే రైతుకు విధిగా రసీదు ఇవ్వాలని, ఆ రసీదులో విత్తన రకం, లాట్ నెంబరు, అమ్మిన బ్యాగులు వివరాలన్నీ రాయాలని సూచించారు. విత్తన అమ్మకాల రిజిస్టర్ పట్టికను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రైతుల తీసుకున్న విత్తనాలకు సంబంధించిన రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. గ్రామాలలో లైసెన్సు గల డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాజ్ కుమార్ తో పాటు ఏఈవోలు నిషికాంత్, అరుణ, దుకాణ యజమానులు తదితరులు ఉన్నారు.


మాక్లూర్ : విత్తన దుకాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం


ముప్కాల్‌లో..

## ఎన్‌సీసీ జాతీయ శిబిరంలో పాల్గొన్న కేడెట్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఎన్‌సిసి కేడెట్ల జాతీయస్థాయి శిబిరం "ఏక్ భారత్ శ్రేష్ట భారత్" (ఈబిఎస్‌బి)లో డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్.డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎన్‌సిసి కేడెట్లు ఎ.భావన, పి.వైష్ణవి పాల్గొన్నారు. ఈ క్యాంపు (శిబిరం) మే 14 నుంచి మే 25 వరకు మేడ్చల్‌లోని సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన కేడెట్లు కూడా పాల్గొన్నారు. ఎన్‌సిసి కేడెట్లు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలోని సంస్కృతిని వారసత్వాన్ని తెలుసుకోవడం, దేశ ఔన్నత్యాన్ని గుర్తించడం ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశమని, హైదరాబాద్‌లోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించినట్లు ఎన్‌సిసి అధికారి శ్రీనివాస్ ఖత్రి శనివారం తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం కలిశారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.



సీఎంతో వినయ్‌రెడ్డి

# సాలూరా పిహెచ్‌సీలో

# మారని తీరు



ఆస్పత్రిలో రోగులు

- సిబ్బంది నిర్లక్ష్యంపై వార్త రాసిన విలేకరిపైనే నిందలు
- జిల్లా వైద్యాధికారినే తప్పుదోవ పట్టించిన ఉద్యోగి
- విలేఖరి డబ్బులు అడిగినట్లు ఆరోపిస్తూ వైద్యాధికారికి నివేదిక ఇచ్చిన పెగాడపల్లి మెడికల్ ఆఫీసర్

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తీరు అస్సలు మారడం లేదు. వైద్యాధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా వారి తీరులో మార్పు రావడం లేదు. శనివారం 9 గంటల నుంచి 11 గంటల వరకు నవతెలంగాణ ప్రతినిధి సాలూరా పీహెచ్‌సీని పరిశీలించగా ఏ ఒక్కరూ కూడా సమయపాలన పాటించకుండా విధులకు రాలేదు. ఎంఎల్.హెచ్.పీ శేఖర్, స్వీపర్ పీరుబాయి మాత్రమే ఉదయం పూట విధులలో ఉన్నారు. 10:30కు అయుష్ ఉద్యోగి ఆస్మా పిహెచ్‌సీకి వచ్చారు. అలాగే 10:42 గంటలకు ఆయుష్ ఫార్మసిస్ట్ రమణ విధులకు హాజరయ్యారు. అలాగే మిగతా వైద్య సిబ్బంది పత్తాలేకుండా పోయారు. సూపర్‌వైజర్ ఇందిరా పిహెచ్‌సికి రాకుండా 10:20 గంటలకు నాగన్‌పల్లి గ్రామానికి ఔట్రిచ్ వ్యాక్సినేషన్ విధులలో భాగంగా వెళ్లినట్లు సమాచారం. ఇలా వైద్య సిబ్బంది ఆస్పత్రిలో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. సాలురా గ్రామానికి చెందిన గుండ్ల పెద్ద గంగారం తనకు బీపీ ఎక్కువ అయిందని హాస్పిటల్‌కు వస్తే చూసేవారు లేరని టాబ్లెట్లు తీసుకొని అక్కడే కూర్చుండిపోయారు. వన్నెల లక్ష్మణ్ అనే వ్యక్తి తన కాలికి అయిన గాయానికి కట్టుకట్టుకోవడం కోసం ఆసుపత్రికి రాగా కనీసం వైద్య సిబ్బంది లేక ఆయన అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. హూన్స గ్రామానికి చెందిన నాగయ్య తన కాలికి అయిన గాయాల కోసం ఆసుపత్రికి వచ్చారు. గాయాలకు కట్టు కట్టడానికి ఎవరూ లేకపోవడంతో అక్కడ వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం 10:30 తర్వాత వచ్చిన ఆయుష్ సిబ్బంది ఆస్మా రోగుల గాయాలకు వైద్యం చేశారు. పలువురు మహిళలు ఆసుపత్రికి రాగా వారిని వైద్య సేవలు అందించడానికి మహిళా సిబ్బంది సమయానికి లేకపోవడంతో వారు ఇబ్బందులు పడ్డారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ పెంట కుర్దు క్యాంపు సబ్‌సెంటర్‌ను తనిఖీచేసి ఆస్పత్రికి హాజరై వైద్య సేవలు అందించారు. ఆసుపత్రిలో తగినంత వైద్య సిబ్బంది లేకపోవడం, ఉన్నవారు విధులలో నిర్లక్ష్యం చేయడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజుల క్రితం జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆసుపత్రిని పరిశీలించి హెచ్చరించిన వైద్య సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని విధులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గత నాలుగు రోజుల క్రితం నవతెలంగాణ దినపత్రికలో "అంతా మా ఇష్టం" అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. అయితే ఈ కథనానికి స్పందించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ స్పందించి సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సబ్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.

**వైద్యాధికారికే తప్పుడు నివేదిక అందించినవైనం..**

జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన సందర్భంగా ఉద్యోగుల పనితీరు నిర్లక్ష్యం వెలుగుచూసింది. ఈ వార్త కథనంపై విచారణ జరిపిన జిల్లా వైద్యాధికారి డా.తుకారం రాథోడ్‌కు వైద్య సిబ్బంది వారి తప్పును కప్పిపుచ్చుకునేందుకు నవతెలంగాణ విలేకరిపై నిందలు వేస్తూ జిల్లా వైద్యాధికారికి తప్పుడు నివేదిక అందించారు. గతంలో మెడికల్ ఆఫీసర్‌కు నవతెలంగాణ విలేకరి డబ్బులు అడిగినట్లు తాము డబ్బులు ఇవ్వలేదని దాంతో నిరాధారమైన వార్త రాశాడని వైద్యాధికారికి అందించిన నివేదికలో వివరించారు. ఈ విషయమై సాలూరా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖను నవతెలంగాణ ప్రతినిధి వివరణ కోరగా... తమకు నవతెలంగాణ విలేకరి ఏనాడు డబ్బులు అడగలేదని ఆమె పేర్కొన్నారు. ఈ నివేదికపై సంతకం చేసిన డిడిఓ బాధ్యతలు కలిగిన పెగడపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జవేరియాను వివరణ కోరగా ఆమె నవతెలంగాణ విలేకరి డబ్బులు అడిగినట్లు సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రాసిన నివేదికపై సంతకం చేయమంటే తాను చేశానని తనకు ఏమి తెలవదని ఆమె తెలిపారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్(యూడీసీ) శ్రీకాంత్‌ను వివరణ కోరగా డా.రేఖ చెప్పిన విధంగా తాను నివేదిక రాశానని ఆమెపై నెపం వేసే ప్రయత్నం చేశారు. అలాగే డా.రేఖ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తమకు నవతెలంగాణ విలేకరి ఎప్పుడు కూడా డబ్బులు అడగలేదని మూకుమ్మడిగా వివరించారు. దీనిని బట్టి చూస్తే వైద్య సిబ్బంది తమ తప్పును కప్పిపుచ్చుకోడానికి విలేకరిపై తప్పుడు ఆరోపణలు చేసినట్లు తేలింది. శనివారం సైతం వైద్య సిబ్బంది విధులలో నిర్లక్ష్యం, సమయపాలన పాటించకపోవడం గమనార్హం.


### ఎప్పుడు టైంకు రారు..



సాలురా దావఖానలో సిస్టర్లు ఎప్పుడూ టైంకు రారు. నాకు బీపీ ఎక్కువ అయిందని దావఖానకు వస్తే బీపీ చూసే వాళ్లు లేరు. ఉన్న ఒక్కసారు గోలీలు ఇవ్వడంతో తీసుకున్న. ఎన్నిసార్లు వచ్చినా ఎవరు టైంకు రారు, ఉండరు. ఉన్న కూడా మాకు సరిగ్గా చూడరు.

- గూండ్ల పెద్ద గంగారాం, సాలూర.

### పుండ్లకు కట్టుకట్టెటోలు లేరు



నాకు కాలికి గడ్డ లాంటి పుండ్లు కావడంతో కట్టు కట్టుకోవడానికి సాలూర దావఖానకు వచ్చిన. కానీ 10 అయినా ఇక్కడ ఎవరూ లేరు. పొద్దుగాల ఏం తినకుండా హూన్స నుంచి వచ్చిన. కానీ ఏం లాభం ఈ దవాఖానాల టైంకు ఎవరు రారు. ఇంత మందు పెట్టి కట్టుకడితే తగ్గుతుందని ఆశ.

- నాగయ్య, హూన్స

## సెమీస్‌కు చేరిన జాతీయస్థాయి క్యారం పోటీలు



క్యారం పోటీల్లో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆలిండియా ఇన్స్టిట్యూషనల్ క్యారం ఛాంపియన్‌షిప్ పురుషుల మహిళల వ్యక్తిగత పోటీలు సెమీఫైనల్‌కు చేరాయి. శనివారం ప్రారంభమైన పురుషుల మహిళల వ్యక్తిగత క్యారం విభాగంలో ఆకాంక్ష, మందస హాజీమ, నాగజ్యోతి.. పురుషుల విభాగంలో కే శ్రీనివాస్, గుఫ్రాన్, ప్రశాంత్, మోరే యోగేష్, పరదేశీ సెమీ ఫైనల్‌కు చేరారు. అంతర్జాతీయ క్రీడాకారుల మధ్య వ్యక్తిగత క్యారం పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. అలాగే వెటర్న్ పురుషుల మహిళల పోటీలు క్వార్టర్ ఫైనల్‌కు చేరారు. ఆదివారం ఫైనల్ జరగనున్నాయని ఇంటర్నేషనల్ క్యారం అసోసియేషన్ కార్యదర్శి వీడి నారాయణ, ఆలిండియా క్యారం అసోసియేషన్ కార్యదర్శి భారతి నారాయణ, తెలంగాణ అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఎజిఎమ్ రాంప్రసాద్ పాల్గొని పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శోభన్ పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీ.. ఓ లారీ దగ్ధం



దగ్ధమైన లారీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శివారులోని కరీంనగర్ వెళ్లే జాతీయ రహదారి 63పై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనగా.. ఒక లారీ దగ్ధమైంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ నుంచి విశాఖ పట్నం వైపు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీ, కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న మరో లారీని ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీ ముందు భాగం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇందులో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లను స్థానికులు బయటకు తీశారు. కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న లారీ డ్రైవర్‌కు కాలువిరిగి తీవ్ర గాయాలైనట్టు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై అశోక్ కుమార్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా చేరుకొని లారీ మంటలను ఆర్పివేశారు. కాగా జాతీయ రహదారిపై ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టినట్టు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో శనివారం ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఇంగ్లీష్ పరీక్షలు జరిగాయి. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షలు జరగగా మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 2,878 మందికి గానూ 226 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 2,652 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి టి.రవికుమార్ తెలియజేశారు. ఉదయం మొత్తం 32 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రజియుద్దీన్ అస్లాం, దేవరామ్‌తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్స్ స్క్వాడ్‌లు మొత్తం 27 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా.. జిల్లా ఇంటర్ విద్యాధికారి 5 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 92.1 శాతం మంది విద్యార్థులు ఉదయం హాజరయ్యారు. మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం విద్యార్థులు 934 మందికి గానూ 858 మంది హాజరు కాగా 76మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మొత్తం 31 పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిటింగ్స్ స్క్వాడ్‌లు 24 పరీక్షా కేంద్రం తనిఖీ చేయగా, బోర్డు స్క్వాడ్ బృందం 3, జిల్లా ఇంటర్ విద్యాధికారి 2 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు. మధ్యాహ్నం మొత్తం 91.9శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

### తాత్కాలికంగా

## షాహిన్ ఆసుపత్రి వైద్య సేవలు రద్దు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



షోకాజ్ నోటీసులు అందిస్తున్న వైద్య అధికారులు

నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్డు వద్ద గల షాహిన్ ఆస్పత్రికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్ తెలిపారు. షాహిన్ ఆస్పత్రిలో గత కొన్ని రోజుల క్రితం మహిళకు వైద్యం అందించే క్రమంలో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం చేయడంతో సదరు మహిళ గర్భసంచి తీసేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనపై డీఎంహెచ్వోకు ఫిర్యాదు రావడంతో.. వెంటనే జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వో ఆదేశాల మేరకు షాహిన్ ఆసుపత్రిలో సదరు మహిళకు అందించిన వైద్యానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి రికార్డులను పరిశీలించి విచారణ చేపట్టిన విషయం విధితమే. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నివేదికను డిఎంహెచ్వోకు, జిల్లా కలెక్టర్‌కు అధికారులు సమర్పించారు. విచారణలో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం జరిగిందని తేలింది. శనివారం షాహిన్ ఆసుపత్రికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ షోకాస్ నోటీసులను ఇచ్చింది. ఆస్పత్రి వైద్య సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు డిఎంహెచ్వో తెలిపారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు షాహిన్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించరాదని డిఎంహెచ్వో తెలిపారు. ఈ అంశాలను మన జిల్లాలో ఉన్నటువంటి ప్రొఫెసర్లు ఆ అంశాలను పూర్తిగా అవగాహన చేసుకున్న తర్వాతనే ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపైన వైద్యశాఖ జిల్లా యంత్రాంగం, ఏవిధంగా ముందుకు వెళ్లాలి అనే విషయాన్ని రిపోర్ట్ వచ్చిన తర్వాతనే ముందుకు వెళ్లి అవకాశాలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలుపుతున్నారు.

## నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం

నవతెలంగాణ-నందిపేట్

నందిపేట్ మండల కేంద్రంలోని సుఖీభవ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సుఖీభవ ఆస్పత్రిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆస్పత్రి నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ అర్చన (ఎంబీబీఎస్ ఎండీ ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్), డాక్టర్ జె.అమిత (ఎంబీబీఎస్ డీఎన్‌బీ పిల్లల వైద్య నిపుణురాలు), డాక్టర్ వి.జగత్‌రావు (షుగర్, బీపీ, జనరల్ వైద్య నిపుణులు) ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో పరీక్షలు చేయనున్నట్టు వివరించారు.

## గ్రామాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని సదాశివనగర్ గ్రామపంచాయతీ, తిర్మన్‌పల్లి గ్రామపంచాయతీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, క్రిమిటోరియం, కంపోస్ట్ షెడ్, నర్సరీ, మినీ బీపీపీవీ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విత్తనాలు కొనుగోలు చేస్తే రసీదును తీసుకోవాలి

- నిజామాబాద్ రూరల్ ఏడిఏ పిండి ప్రదీప్
- రైతు డీలర్‌లతో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



డీలర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తే రసీదును తీసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఏడిఏ పిండి ప్రదీప్ అన్నారు. శనివారం నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో వ్యవసాయ మార్కెట్‌లోని వ్యవసాయశాఖ అధికారులు నిజామాబాద్ రూరల్ మండలం, మోపాల్ మండల రైతు డీలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఏడిఏ పిండి ప్రదీప్ మాట్లాడుతూ.. విత్తనాల కొనుగోలు చేసే విషయంలో రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే దుకాణాల నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ వానాకాలం విత్తనాలు కొనేముందు రైతులు, కొనే విత్తనాలకు సంబంధించి బిల్ (రశీదు) తీసుకోవాలని అన్నారు. రైతులు లైసెన్స్ విత్తన డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. పంట దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయేవరకు బిల్ (రశీదు) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలని, బిల్ (రశీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలని అన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని చెప్పారు. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మేవారి వివరాలు మీ మండల వ్యవసాయాధికారికి చెప్పాలని అన్నారు. పక్క జిల్లా నుంచి, పక్క రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మితే ఫోన్‌లో సంప్రదించాలని సూచించారు. తొందరపడి అధీకృత (లైసెన్స్) డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ వ్యవసాయ అధికారి హీరా జాదవ్, మండలాల డీలర్లు పాల్గొన్నారు.

# నవ్వులు పంచిన మాట్లాడే బొమ్మ

నవతెలంగాణ-నిజామాబాద్

వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో బాలభవన్‌లో జాదూ రంగనాథ్ ఆధ్వర్యంలో మాట్లాడే బొమ్మ ప్రదర్శన జరిగింది. అధ్యాంతము కడుపుబ్బ నవ్వించి పిల్లలను ఎంతగానో అలరించింది. బొమ్మ మాట్లాడిన ప్రతి మాటకు పిల్లల్లో ఆనందం వెల్లివిరిసింది. కేరింతలు, చప్పట్లు, అరుపులతో ప్రాంగణమంతా మారుమోగింది. తను ఒక గొప్ప కవినని తన కవిత్వానికి గాడిదలు కూడా ఆనందంతో అరుస్తాయని డీజే టిల్లు అని, తన తండ్రి పేరు డీజే గ్రిల్ అని, అన్న పేరు బుల్ అని మేం మాట్లాడితే అంతా డ్రిల్ అనగానే పిల్లలంతా పెద్దగా నవ్వేశారు. రెండు రెండు ఎంత అనగానే పిల్లలు నాలుగు అనగా వాళ్ళను తిట్టిన బొమ్మ ఇరవై రెండు అంటుంది.

పిల్లలు ఎలా ఉండాలో, ఎలా పెద్దలను గౌరవించాలో, ఏయే పనులు చేయాలో బొమ్మ విపులంగా చెప్పి నవ్వించింది. ఇంకా టీచర్ల గొప్పతనం జనరల్ నాలెడ్జ్, వివిధ రకాల ప్రశ్నలు పిల్లలతో సమాధానం చెప్పించి బొమ్మ పిల్లల్ని ఆనందంతో ముంచేసింది. ఇవే కాకుండా రకరకాల నవ్వుల గురించి విచిత్రమైన సంఘటనల గురించి చెప్పిన బొమ్మ పిల్లల ఆలోచనకు పదును పెట్టింది. ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్, వెంకటలక్ష్మి, ఉమా బాల, పుష్పలత, అర్చన, శ్రీలత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడే బొమ్మ ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

# ముగ్గురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల 'బి' సెంటర్‌లో శనివారం మధ్యాహ్నం ముగ్గురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు జిల్లా ఇంటర్ విద్యాధికారి టి.రవికుమార్ తెలిపారు. ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందం ఇంగ్లీషు రెండవ సంవత్సరం పరీక్షలో చీటీలు రాస్తూ కాపియింగ్‌కు పాల్పడిన విద్యార్థులు ముగ్గురిని పట్టుకుని మాల్ ప్రాక్టీసు కేసు నమోదు చేశామని తెలిపారు. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడకుండా తమ భవిష్యత్ కోసం చదువుకుని పరీక్షలకు హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.